ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.04.2024 సమయం: 18-10 గంటలు

ముఖ్యాంశాలు

1. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాని ఖాళీ చేయడంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాల అమలు కోసం కేంద్రం నుంచి నిధులు ఆశిస్తోందని కేంద్ర మంత్రి , బిజెపి సీనియర్ నాయకుడు అనురాగ్ సింగ్ ఠాకూర్ అన్నారు.

2. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానాలన్నింటినీ ఆగస్టు 15వ తేదీ నాటికల్లా పూర్తి చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ చేశారు.

3. ఇంటర్మీడియేట్ మొదటి, రెండో సంవత్సరం ఫలితాలను ఈ రోజు ప్రకటించారు. బాలికలు బాలికల కంటే మెరుగైన ఫలితాలు సాధించారు.

4. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రీ కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా తీవ్రమైన వేసవి వేడి నెలకొంటుందని వాతావరణ శాఖ పేర్కొంది.

**<u>ANURAG:</u>** గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఖజానాను ఖాళీ చేసింది కనుక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాల అమలుకోసం కేంద్రం నుంచి నిధులు ఆశిస్తుందని కేంద్ర మంత్రి, బిజెపి సీనియర్ నేత అనురాగ్ సింగ్ ఠాకూర్ అన్నారు. హైదరాబాద్ లోక్ సభ బిజెపి అభ్యర్థి మాధవీలత నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంత్రి... మద్యం కుంభకోణం కేసులో బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖరరావు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పై చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ ఎమ్మెల్సీ కవిత నిర్దోషి అయితే

ఇంత వరకు బెయిల్ ఎందుకు లభించలేదని మంత్రి ప్రశ్నించారు. కాంగ్రెస్, ఎంఐఎం రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ఆరోపించారు.

**MSL**

**<u>INTER RESULTS:</u>** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈరోజు విడుదల చేశారు. మొదటి సంవత్సరంలో 60.01 శాతం ,ద్వితీయ సంవత్సరంలో 64.61 శాతం ఉత్తీర్ణులు కాగా.. ఈ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఫస్ట్ ఇయర్ లో రంగారెడ్డి జిల్లా , సెకండ్ ఇయర్ లో ములుగు జిల్లా టాపర్ గా నిలిచాయి. ఈసారి 9 లక్షల 80 వేల 978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. మొదటి సంవత్సరంలో 2 లక్షల 87 వేల, 261మంది, ద్వితీయ సంవత్సరంలో 3 లక్షల 22 వేల ,432 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో 68.35 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత సాధించగా , 51.5 శాతం మంది బాలురు పాస్ అయ్యారు. అదే విధంగా రెండో సంవత్సరంలో 72.53 శాతం మంది బాలికలు. 56.1 శాతం బాలురు పాస్ అయ్యారు. జిల్లాల వారీగా రంగారెడ్డి 71.7 శాతం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 71.58 శాతం, ములుగు 70.01 శాతం సాధించగా , రెండో సంవత్సరంలో ములుగు జిల్లా 82.95 శాతంతో మొదటి స్థానంలో మేడ్చల్ జిల్లా 79.31 శాతంతో రెండో స్థానంలో రంగారెడ్డి 77.63 శాతంతో మూడో స్థానంలో నిలిచాయి. ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారిక వెబ్ సైటు లో విద్యార్థులు తమ ఫలితాలు చూసుకోవచ్చు. ఈనెల 30వ తేదీన పదవ తరగతి ఫలితాలు ప్రకటిస్తారని వెకటేశం చెప్పారు. గతేడాది మే 9న ఇంటర్ రిజల్ట్స్ విడుదల చేయగా ఈసారి ఎన్నికల కారణంగా 15 రోజుల ముందుగానే ఇంటర్ బోర్డు ఫలితాలను ప్రకటించింది. రేపటి నుంచి వచ్చే నెల 5 వరకు రీ వ్యాల్యుయేషన్, రీ వెరిఫికేషన్ కు దరఖాస్తుకు గడువు ఇచ్చారు. మే 24 నుంచి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు అధికారులు వెల్లడించారు.

MIDDAY

**<u>HARISH:</u>** కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానాలన్నింటినీ ఆగస్టు 15వ తేదీ నాటికల్లా పూర్తి చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ చేశారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ

ఆవరణలో ఈ అంశంపై శుక్రవారం నాడు అమరవీరుల స్మారక చిహ్నం వద్ద బహిరంగ చర్చకు రావాలని ఆయన పిలుపునిచ్చారు . సంగారెడ్డిలో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను అమలు చేసేలాగా చూసేందుకు బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. రుణ మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి డిసెంబర్ 9వ తేదీన వాగ్దానం చేశారని ఇంతవరకు ఈ వాగ్దానం అమలు కాలేదని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకం అవుతున్నారని అర్థం చేసుకున్న రేవంత్ రెడ్డి ఈసారి దేవుళ్ళ మీద ఒట్టు వేసి ఆగస్టు 15 మరొక డెడ్ లైన్ ప్రకటించార ఆయన అన్నారు. టిఆర్ఎస్ జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు సందర్భంగా హరీష్ రావు ఆయన వెంట ఉన్నారు.
PTC, SANGAREDDY

**KTR:** రేవంత్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నిక కావడానికి ముఖ్యమంత్రి పదవి చేపట్టడానికి మల్కాజిగిరి నియోజకవర్గం ఓటర్లు కీలక పాత్ర పోషించారని, అయితే ఆ నియోజకవర్గాన్ని ఆయన నిర్లక్ష్యం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి తారక రామారావు అన్నారు. పార్టీ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంలో తారక రామారావు మాట్లాడుతూ... మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు రేవంత్ రెడ్డిని ఎంపిని, పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రిని చేసినందుకు ఈ ప్రాంతాన్ని పట్టించుకోవాలని ముఖ్యమంత్రిని తారక రామారావు కోరారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు పరిపాలనలో హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. అయితే బిజెపి పార్టీ హైదరాబాద్ లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శిస్తున్నారని తెలిపారు.
**పిటిసి, మేడ్చల్**

**KISHAN:** దేశం అభివృద్ధిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాత్ర అనివార్య మైనదని కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు ద్వారా దేశ నాయకుడిని ఎంచుకోవాలని అన్నారు. కోవిడ్ 19 విపత్తు సమయంలో దేశానికి

మోదీ ఎంతో సహాయం చేశారని , ఉచిత టీకాలు, ఉచిత బియ్యం ప్రజలకు అందజేశారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఉచిత వైద్య సహాయం , వంటగ్యాస్, రుణ సహాయం వంటి కార్యక్రమాల ద్వారా పేద ప్రజల అభివృద్ధికి దోహదపడ్డారని మంత్రి చెప్పారు.

పిటిసి, హైదరాబాద్

**VOICECAST:** తెలంగాణలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల నియోజకవర్గాల సమాచార ధారావాహికలో భాగంగా ఈ రోజు చేవెళ్ల నియోజకవర్గం గురించి తెలుసుకుందాం. రాష్ట్రంలోని అతిపెద్ద నియోజకవర్గాల్లో చేవెళ్ల ఒకటి. 2008లో ఏర్పడిన ఈ నియోజకవర్గంలోని పరిగి , వికారాబాద్, తాండూరు, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల శాసనసభ సెగ్మెంట్లలో 29 లక్షల మందికిపైగా ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. లోక్ సభ ఎన్నికల ధారావాహికలో చేవెళ్ల లోక సభ నియోజకవర్గంపై మా విలేకరి MVR శర్మ ఈ నివేదిక అందిస్తున్నారు.

**BREAK-**

**CM:** కేంద్రంలో కాంగ్రెస్ తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. తమ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ కు మద్దతుగా సికింద్రాబాద్ లో ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... జూన్ 4 తర్వాత కాంగ్రెస్ కేంద్రంలో అధికారం చేపడుతుంది అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గెలిచిన పార్టీయే కేంద్రంలో అధికారంలోకి వస్తుందని చరిత్ర చెబుతోందని , అందువల్ల ఈసారి కాంగ్రెస్ పార్టీ ఈ స్థానం గెలిచి కేంద్రంలో అధికారాన్ని ఏర్పాటు చేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

పిఎన్

**DK ARUNA:** ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నరేంద్ర మోదీ గత పది సంవత్సరాల పాలన కొనసాగిందని మరోసారి మోడీకి పట్టం కట్టేందుకు దేశం ప్రజలంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నిర్వహించిన

మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సొంత జిల్లాలో కాంగ్రెస్ ఓడిపోతుందని భయంతోనే ఇప్పటికే ఆరుసార్లు జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారని.. ఎన్ని ప్రలోభాలు పెట్టిన ప్రజలందరూ బిజెపికి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాకు చేసింది ఏమీ లేదని బిజెపికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు..అధికారం కోసం హామీలు ఇవ్వడం, మోసం చేడయం కాంగ్రెస్ కు అలవాటేనని అన్నారు.. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచలేకపోయిన కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలిపారు.

స్ట్రింగర్, మహబూబ్ నగర్

**<u>WEATHER:</u>** రానున్న 24 గంటల్లో రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రీ కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వేసవి తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో ఆదిలాబాద్ , కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్ , మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన జల్లులు కురుస్తాయి. ఖమ్మం జిల్లాలో నిన్న అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని ఆ శాఖ తెలిపింది.

పిఎన్

**<u>KAMAREDDY:</u>** కామారెడ్డి జిల్లా బాన్సువాడకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 25 న రానున్నారు. పార్ల మెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాన్సువాడ పట్టణంలోని వీక్లీ మార్కెట్లో నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అమిత్ షా సభ ఖరారు కావడంతో బీజేపీ నేతలు ఏర్పా ట్లలో నిమగ్నమయ్యారు.

పిటిసి, కామారెడ్డి

**ADILABAD:** అదిలాబాద్ జిల్లాలో ఏప్రిల్ 25 నుండి ఓటర్ స్లిప్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా రిటర్నింగ్ అధికారి రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్ నుంచి అధికారిలతో టెలికాంఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్ పంచడంతోపాటు ఓటర్ గైడ్ ను కూడా అందించాలన్నారు. గ్రామాలు , మున్సిపాలిటీలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్పులు పంపిణీలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఓటర్ కు అందేలా బాధ్యతగా పని చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా సెక్టోరల్ అధికారులను నియమించడం జరిగిందని, పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు గ్రామాల్లో, మున్సిపాలిటీలలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకునేందుకు సన్నద్ధం కావాలని తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, టెంట్లు సమకూర్చుకోవాలని సూచించారు. వయోవృద్ధులు, వికలాంగ ఓటర్ల సదుపాయ నిమిత్తం వీల్ చైర్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.

పిటిసి, ఆదిలాబాద్

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 24th APRIL, 2024**

**SDP : HR**

**PAGE NO: 01**

**INTER RESULTS:** The Telangana Board of Intermediate released first and second-year examinations results at its office in Nampally today. Principal Secretary Education Department Burra Venkatesham who released the results informed that 60.01 per cent of students passed the first-year exams, while 64.19 per cent passed the second-year exams. Once again, girls outperformed boys, with 68.35 per cent of girls passing the first-year exams against to 51.5 per cent of boys. Similarly, in the second year, 72.53 per cent of girls passed, whereas only 56.1 per cent of boys succeeded. District-wise, in the first-year results, Ranga Reddy district stood first with 71.7 per cent pass, Medchal district stood second with 71.58 per cent pass while Mulugu district stood third with 70.01 per cent pass. Similarly, in the second-year results, Mulugu district topped the position with 82.95 per cent pass rate, Medchal district got second position with a 79.31 per cent while Rangareddy district got third position with a 77.63 per cent. Students can access